
వైఎస్ఆర్ కడప వార్త
తెలుగు జాతీయ దినపత్రిక
బుధవారం 13 మే 2026

## బీసీ గురుకులానికి రాష్ట్ర స్థాయి పురస్కారం

**నందలూరు, మే 12 ప్రభాతవార్త :**




విద్యా ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన నందలూరు బీసీ గురుకుల పాఠశాల, కళాశాలకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభించింది. విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో మహాత్మ జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యా సంస్థల ఆధ్వ ర్యంలో నందలూరు సంస్థ ప్రిన్సిపాల్‌తో పాటు ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను ఘనంగా సత్కరించారు. 2025, 26 విద్యాసంవత్సరంలో పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేసిన ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డిని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ప్రత్యేకంగా అభినందించి పురస్కారం అందజేశారు. అలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులు ఓ. ప్రమీల, ఎ. చంద్రకళ, ఎ. హారిక, ఎన్. పూజిత శ్రీ, ఎ. లక్ష్మీదేవిలను సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని మంత్రి సవిత సూచించగా, గురుకుల విద్యాసంస్థల విజయవాడ కార్యదర్శి మాధవీలత విద్యార్థినుల ప్రతిభను అభినందించారు.

## గిన్నిస్ రికార్డ్ సాధించిన హల్లెల్ మ్యూజిక్ స్కూల్

**కడప, మే 12 ప్రభాతవార్త :**




కడప నగరంలోని హలేల్ మ్యూజిక్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ కీబోర్డ్ ప్రదర్శన గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించింది. మే 8న విజయవాడలో 'గిన్నిస్ అచీవర్స్ మీట్' నిర్వహించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఫిబ్రవరి 2న హైదరాబాద్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో 22 దేశాలకు చెందిన 2,000 మంది కీబోర్డ్ వాయిద్యకారులు గంటపాటు నిరంతరాయంగా ప్రదర్శన ఇచ్చారు. ఇందులో ఎంపికైన 777 మంది ప్రతిభావంతులలో వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన మాస్టర్ జి. గ్రెగరీ బేసిల్, మాస్టర్ జి. జస్టిన్ బేసిల్ కూడా చోటు దక్కించుకున్నారు.వీరు కడప హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో 10వ, 3వ తరగతులు చదువుతున్నారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం, గ్రామ పెద్దలు విద్యార్థులను అభినందించారు.

# ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా గండి అభివృద్ధి

- రూ.28 కోట్లతో ఆలయ పునర్నిర్మాణం
- కుంభాభిషేకంలో పాల్గొన్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి





**వేంపల్లె: మే 12 ప్రభాతవార్త**

పాపాఘ్ని నదీ తీరాన వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గండి శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం అత్యంత పవిత్రమైనదని, పురాణాల ప్రకారం శ్రీరామచంద్రుడే స్వయంగా ఈ స్వామి విగ్రహాన్ని మలిచారనే ప్రతీతి ఉందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గండి శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన మహా కుంభాభిషేక మహోత్సవాలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరై శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ముందుగా ఆలయానికి చేరుకున్న మంత్రికి అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సనాతన ధర్మ పరిరక్షణకు కట్టుబడి ఉందన్నారు. గండి ఆలయ పునర్నిర్మాణం, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన కోసం ప్రభుత్వం మొత్తం రూ.28.05 కోట్లు వెచ్చించిందన్నారు. ఇందులో దేవాదాయ శాఖ నుంచి రూ. 23.49 కోట్లు, ఆలయ నిధుల నుంచి రూ.4.56 కోట్లు వినియోగించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆలయానికి ఏటా రూ.5.62 కోట్ల ఆదాయం వస్తోందని, స్వామివారి పేరిట రూ.9.47 కోట్లు ఫిక్సెడ్ డిపాజిట్ల రూపంలో ఉన్నాయని పేర్కొన్నారు. వైదిక విలువలకు అనుగుణంగా నిర్మించిన ఈ ఆలయం భక్తులకు సరికొత్త ఆధ్యాత్మిక అనుభూతిని అందించనుందన్నారు. భవిష్యత్తులో గండి క్షేత్రాన్ని దేశంలోనే ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. రాష్ట్రంలోని దేవాలయాలకు పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం భారీ ప్రణాళికలు అమలు చేస్తోందన్నారు. కామన్ గుడ్ ఫండ్ కింద రాష్ట్రవ్యాప్తంగా 706 ఆలయాల అభివృద్ధి కోసం రూ.832 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో 5 వేల భజన మందిరాల నిర్మాణానికి రూ.750 కోట్లు కేటాయించామని తెలిపారు. ఆలయాల్లో ధూపదీప నైవేద్యాలు సక్రమంగా నిర్వహించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 6,170 ఆలయాలకు ప్రతి నెలా అర్చకుల ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 63 ఆలయాల అభివృద్ధికి రూ.53.36 కోట్లు, 79 భజన మందిరాల నిర్మాణానికి రూ.12.95 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. పాలనలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తూ ధర్మకర్తల మండళ్ల నియామకాలు చేపడుతున్నామని మంత్రి పేర్కొన్నారు. బుధవారం నుంచి గండి శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం భక్తుల దర్శనార్థం అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ, పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి, బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టిడిపి జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి, టిడిపి రాష్ట్ర జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు రెడ్డి, బద్వేల్ టిడిపి ఇంచార్జ్ రితేష్ రెడ్డి, దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనర్ పట్టెం గురుప్రసాద్, ఆలయ పాలకమండలి చైర్మన్ కల్లూరి వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**ప్రొద్దుటూరు మే 12 ప్రభాతవార్త**

ప్రొద్దుటూరు విశ్వహిందూ పరిషత్ మరియు బజరంగ్దళ్ ఆధ్వర్యంలో రామేశ్వరంలోని ముక్తి రామలింగేశ్వర దేవాలయం వద్ద పెద్ద సంఖ్యలో హిందువులంతా ఏకమై హనుమాన్ జయంతి సందర్భంగా మంగళవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీ ముక్తి రామలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద నుంచి మొదలై రామేశ్వరం, వన్ టౌన్ సర్కిల్, గాంధీ రోడ్డు, టీబీ రోడ్డు, వైఎమ్ఆర్ కాలనీ, రాజీవ్ సర్కిల్, శివాలయం మీదుగా, రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న అభయాంజనేయ స్వామి దేవాలయం వరకు ఈ శోభాయాత్ర కొనసాగింది. ఈ ర్యాలీలో వెయ్యి మంది మోటార్ వాహనాలతో హిందూ బంధువులు పెద్ద ఎత్తున ఎంతో అంగరంగ వైభవంగా చేరుకొని అనంతరం అక్కడ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అచలానంద ఆశ్రమ నిర్వాహకులు విరజానంద స్వామి మాట్లాడుతూ హనుమంతుని జయంతి రోజున హిందువులంతా ఇక్కడికి చేరుకొని ఐక్యమత్యం ప్రదర్శించడం చాలా సంతోషమన్నారు. ఇటువంటి హిందూ పండుగలకు హిందువులంతా కులాలకు అతీతంగా పాల్గొని మన ఐక్యతను చాటాలని ఆయన అన్నారు హనుమంతుని శోభాయాత్రను జయప్రదం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా నేత వివి జయలక్ష్మి ప్రముఖ న్యాయవాది సివీ సురేష్ బిజెపి పట్టణ అధ్యక్షులు వంకధార నరేంద్ర రావు మరియు విశ్వహిందూ పరిషత్ ,బజరంగ్దళ్ , బిజెపి నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గండి ఆలయ మహా
## కుంభాభిషేక ఏర్పాట్లపై కమీషనర్ ఆగ్రహం

**వేంపల్లి మే 12 ప్రభాతవార్త**



చక్రాయపేట మండలం మార్లమడక గ్రామంలో వెలసిన శ్రీ గండి వీరాంజనేయ స్వామి వీరాంజనేయ స్వామి ఆలయంలో జరుగుతున్న మహా కుంభాభిషేకం ఏర్పాట్లపై రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ కమిషనర్ కె రామచంద్ర మోహన్ ఆగ్రహం వ్యక్తం చేశారు స్వామి దర్శనం అనంతరం ఆయన ఆలయ ప్రాంగణం మొత్తం కలా తిరిగారు ఈ సందర్భంగా గండిలో పారిశుధ్య చర్యలు సక్రమంగా లేకపోవడంతో చైర్మన్ వెంకటస్వామికి డిప్యూటీ కమిషనర్ గురు ప్రసాద్ కు కొన్ని సూచనలు ఇచ్చారు అలాగే సంస్కృతి సాంప్రదాయాలకు అను గుణంగా నిర్మించిన ఆలయంలో న్యాచురాలిటీ లేకుండా శిలలకు రంగులు వేయడం ఏంటని ఆయన నిలదీశారు అలాగే ఆంజనేయ స్వామి వాహనమైన ఒంటెకు కూడా రంగులు వేయడం పట్ల మండిపడ్డాడు ఆ రంగులను తొలగించి నేచురాలిటీ కనిపించేలా చేసి నాలుగు రోజుల్లో తనకు ఫోటోలు పెట్టాలని ఆదేశించారు ఆయన వెంట డిప్యూటీ కమిషనర్ పటం గురు ప్రసాద్ కడప అసిస్టెంట్ కమిషనర్ శంకర్ బాలాజీ గండి చైర్మన్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ డిప్యూటీ మేయర్
## నిత్యానందరెడ్డికి 14 రోజులు రిమాండ్

**కడప మే,12 ప్రభాతవార్త**

కడప మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డిని మొబైల్ కోర్టు జడ్జి 14 రోజులు రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కడప మాజీ డిప్యూటీ మేయర్ అంటే నిత్యానంద రెడ్డి పెద్ద దస్తగిరి హత్య కేసులో ముద్దాయిగా ఉండటంతో మంగళవారం రోజు కడప మొబైల్ కోర్టులో రిమ్స్ పోలీసులు హాజరుపరచగా ఆయనను 14 రోజులు రిమాండ్ విధిస్తూ కడప సెంట్రల్ జైలుకు తరలించారు. పెద్ద దస్తగిరి హత్య కేసులో ముద్దాయిగా ఉన్న మాజీ డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి గత కొన్ని రోజులుగా పోలీసులకు దొరకకుండా అజ్ఞాతంలోనికి వెళ్లి హైకోర్టులో ముందస్తుబేలును దరఖాస్తు చేసుకొనడం జరిగింది. ముందస్తు బెయిల్ కోసం మాజీ డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి దరఖాస్తును హైకోర్టు తిరస్కరించడంతో సోమవారం నాడు తన తన న్యాయవాది తో కలిసి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ ఎదుట లొంగిపోయాడు. దీంతో జిల్లా ఎస్పీ తెన్ని పోలీసులకు అప్పగించడం జరిగింది. సోమవారం, మంగళవారం విచారించిన ప్రిన్సి పోలీసులు ఎట్టికేలకు కడప మొబైల్ కోర్టులో హాజరు పరిచారు దీంతో మొబైల్ కోర్టు మాస్టేటు ఆసియా ప్రియ మాజీ డిప్యూటీ మేయర్ కు 14 రోజులు రిమాండ్ విధించి కడప సెంట్రల్ జైల్లో చేరుకు తరలించాలని రిమ్స్ పోలీసులకు ఆదేశం చడంతో వారు కడప సెంట్రల్ జైలు కు తరలించారు. అజ్ఞాతంలో ఉన్న మాజీ డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి హైకోర్టులో ముందస్తు బిల్లును తిరస్కరించడంతో సోమవారం నాడు కోర్టులో లొంగిపోతున్నాడు అన్న సమాచారం పోలీసులకు అందడంతో జిల్లా కోర్టు ప్రాంగణమంతా పోలీసులు నిండిపోయారు. కోర్టుకు వచ్చే ప్రతి వాహనాన్ని విస్తృత తనిఖీలు చేశారు. అయితే ఇటిక్యాలకు మాజీ డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి తన న్యాయవాదితో కలిసి పోలీస్ కార్యాలయానికి వెళ్లి లొంగిపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకొని పోలీస్ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ ఉన్న మాజీ డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డిని కడప చిన్నచౌక్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి తీసుకుపోయారు.

## హనుమాన్ శోభాయాత్రలో మత సామరస్యానికి నిదర్శనం

- భక్తులకు మజ్జిగ పంపిణీ చేసిన ముస్లిం సోదరులు
- తూగుట్ల మధును అభినందించిన అర్బన్ సీఐ శ్రీరామ్

**పులివెందుల, మే 12, ప్రభాతవార్త**

హనుమాన్ జయంతి సందర్భంగా మంగళవారం నిర్వహించిన హనుమాన్ శోభాయాత్రలో మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఘటన చోటుచేసుకుంది. తూగుట్ల మధుసూదన్ రెడ్డి యువసేనకు చెందిన ముస్లిం సోదరులు గాంధీ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన "తూగుట్ల మధు చలివేంద్రం"లో భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ముస్లిం సోదరులు స్వచ్ఛందంగా మజ్జిగ అందించడం స్థానికులను ఆకట్టుకుంది. హిందూ-ముస్లింలు సోదరభావంతో కలిసి మెలసి ఉండటం సామాజిక ఐక్యతకు నిదర్శనమని పలువురు అభిప్రాయపడ్డారు. మతాలకు అతీతంగా స్నేహ సంబంధాలు పెంపొందించేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన తూగుట్ల మధుసూదన్ రెడ్డినీ అర్బన్ సీఐ శ్రీరామ్ అభినందించారు. ఈ సందర్భంగా అర్బన్ సీఐ శ్రీరామ్ మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో సామరస్య వాతావరణాన్ని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. భవిష్యత్తులో కూడా హిందూ-ముస్లింలు స్నేహభావంతో కలిసి ఉండేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.



# వైకాపా నాయకుల స్వార్థంతోనే అన్నమయ్య ప్రాజెక్టు ధ్వంసం

**టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు**

**రాజంపేట, మే 12 ప్రభాతవార్త**

వైకాపా నాయకుల స్వార్థంతోనే అన్నమయ్య ప్రాజెక్టు ధ్వంసమైందని, చరిత్రలో కని విని ఎరుగని విషాదానికి వారే కారమని టిడిపి అసెంబ్లీ ఇన్చార్జి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.ప్రాజెక్టు పునర్నిర్మాణానికి కూడా కనీసం చర్యలు తీసుకున్న పాపాన జగన్ సర్కార్ పోలేదని విమర్శించారు. సర్వస్వం కోల్పోయిన వరద బాధితులు మూడేళ్ల పాటు ప్రత్యక్ష నరకం చూసారని అందుకు కారణం జగన్ సర్కార్ అనే ధ్వజమెత్తారు. మంగళవారం ఆయపులపత్తూరు, సీతారాంపురం టిడిపి పార్టీ గ్రామ సమావేశాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులపత్తూరులో మాట్లాడుతూ ఆనాడు అధికారంలో లేకపోయినా చంద్రబాబు అన్నమయ్య ప్రాజెక్టు బాధితులను పరామర్శించి వారికి అన్ని విధాలా అండగా నిలిచారని గుర్తు చేశారు. అన్నమయ్య ప్రాజెక్టు వరద బాధితులను అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. పించా డ్యామ్ కొట్టుకుపోయి భారీగా వరద నీరు వస్తుందని సమాచారం ఉన్నా కూడా,కేవలం అన్నమయ్య డ్యామ్ కింద ఉన్న వందలాది టిప్పర్లు,జెసిబిలు వంటి మిషనరీని ఒడ్డుకు చేర్చడం కోసం సరైన సమయంలో గేట్లు ఎత్తలేదని ఫలితంగానే వందలాది కుటుంబాలు అతలాకుతలం కాక 40 మంది మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతకీ దారుణ సంఘటన జరిగినా పరదాల మాటినే జగన్ పర్యటించారని విమర్శించారు.త్వరలోనే డ్యామ్ పునర్నిర్మాణం చేపడతామని, బాధితులకు పక్కా గృహాలు నిర్మిస్తామని, అన్ని విధాలా అండగా ఉంటామని భరోసానిచ్చారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి,సంబంధిత అధికారులకు సమస్యల పరిష్కారం పట్ల ఆదేశాలు జారీ చేశారు. అంతకుముందు అయా గ్రామ పార్టీ నాయకులతో సమావేశమై పార్టీ ప్రతిష్ట,అభివృద్ధి కార్యక్రమాలపై నాయకులకు చమర్తి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే సుబ్బనరసయ్య నాయుడు,వైస్ చైర్మన్ చంగల్రాయుడు, సింగల్ విండో చైర్మన్ ముల్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు, నీటి సంఘం చెరువు చైర్మన్ నాగినేని నాగేశ్వరరావు నాయుడు,మండల పార్టీ అధ్యక్షులు మేడికొండు రవికుమార్ నాయుడు,మాజీ మండల అధ్యక్షులు బాపనయ్య నాయుడు,మండల క్లస్టర్ ఇంచార్జ్ దగ్గుపాటి వెంకటేశ్వర్లు నాయుడు,సీతారాంపురం గ్రామ అధ్యక్షులు ధరూరు కృష్ణ చైతన్య నాయుడు,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లికార్జున నాయుడు సీనియర్ నాయకులు దాసరి కళాధర్, సీనియర్ నాయకులు పత్తిపాటి రవికుమార్ నాయుడు, పులపత్తూరు గ్రామ అధ్యక్షులు గంధం మల్లికార్జున రాజు, బూత్ కన్వీనర్లు బుర్లగుంట శివకుమార్ రాజు, వెంకటేశ్వర్లు నాయుడు, సింగల్ విండో డైరెక్టర్ పరుశరామ్ నాయుడు, మాజీ సర్పంచ్ ధరూరు నరసింహులు, ఎస్సీ నాయకులు రవి,నారా వెంకటేశ్వర్లు, ఎద్దులపల్లె లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.




గ్రామసభలో మాట్లాడుతున్న జగన్మోహన్ రాజు

## జిల్లాలో రైతు పండుగను విజయవంతం చేయాలి






**కడప, మే 12 ప్రభాతవార్త :**

కడప, మే 12: రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికతలు, ఉద్యానవన పంటలలో నూతన ఆవిష్కరణలు, మార్కెట్ అవకాశాలను ఒకే వేదికపై పరిచయం చేసే"రైతు పండుగ - అగ్రి ఇన్నోవేషన్ అండ్ హార్టికల్చర్ ఎక్స్‌పో 2026"ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో ఈ నెల 2224వ తేదీ వరకు కడపలో నిర్వహించనున్న"రైతు పండుగ - అగ్రి ఇన్నోవేషన్ అండ్ హార్టికల్చర్ ఎక్స్‌పో 2026" నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జేసీ డా. నిధీ మీనా, కేఎంసీ కమిషనర్ హెచ్.ఎస్. భావన లతో కలిసి వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మే 22 నుండి 24 వరకు మూడు రోజులపాటు కడపలోని మేడా కన్వెన్షన్ సెంటర్‌లో ఈ మహోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ నిపుణులు, స్టార్టప్ సంస్థలు, వ్యాపార వేత్తలు పాల్గొనే ఈ కార్యక్రమం రాష్ట్రంలోనే అతిపెద్ద అగ్రి హార్టికల్చర్ ఎక్స్‌పోగా నిలుస్తుందన్నారు. డ్రోన్ టెక్నాలజీ, స్మార్ట్ ఇరిగేషన్, ప్రెసిషన్ ఫార్మింగ్, డ్రైల్యాండ్ అగ్రికల్చర్ టెక్నాలజీస్, సహజ వ్యవసాయం, సమగ్ర వ్యవసాయ విధానాలపై ప్రత్యేక సదస్సులు నిర్వహించనున్నట్లు చెప్పారు. రైతులకు మార్కెట్ లింకేజీలు కల్పించేందుకు కొనుగోలుదారులు, డీలర్లు, ఎఫ్‌పీఓలు, వ్యవసాయ ఆధారిత సంస్థలను ఒకే వేదికపైకి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఎక్స్‌పోకు 7,500 మందికి పైగా రైతులు, 100కు పైగా ఎగ్జిబిటర్లు, 250కు పైగా బయ్యర్లు హాజరు కానున్నారని, అలాగే.. డీలర్లు, 25కు పైగా నిపుణుల సెషన్లు ఉంటాయన్నారు. మొత్తం 83 స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని, అగ్రి ఇన్నోవేషన్ హ్యాకథాన్‌కు రూ.1 లక్షకు పైగా బహుమతులు అందించనున్నట్లు చెప్పారు. కార్యక్రమానికి వచ్చే రైతులకు తాగునీరు, పార్కింగ్, రవాణా, భద్రత, వైద్య సేవలు, విద్యుత్, పరిశుభ్రత తదితర సౌకర్యాలు సమగ్రంగా కల్పించాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశిస్తూ ఈ ఉత్సవాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఓ హాజరతయ్య, స్టెప్ సీఈఓ జోయల్ విజయకుమార్, డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి ౹, పీఆర్ ఎస్ఈ మద్దన్న, అద నపు డిఏవో అశోక్ రెడ్డి, ఉద్యాన శాఖ అధికారి రవిచంద్ర బాబు, ఎల్డిఎం జనార్దనం, నాబార్డు డిడిఎం విజయ్ విహారి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఏడుకొండలు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, యంగ్ ప్రొఫెషనల్స్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ ప్రతిష్టతపై దిశా నిర్దేశం



**బద్వేలు, మే 12, ప్రభాతవార్త**

టిడిపి పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయడంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండాలని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి రామనారాయన రెడ్డి సూచించారు. మంగళవారం హనుమాన్ జయంతి పురస్కరించుకొని ఆయన గండికి వెళుతూ మార్గమధ్యంలో బద్వేలులోనీ టిడిపి కార్యాలయం వద్దకు చేరుకుని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, ఆమె కుమారుడు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి మరికొంతమంది టీడీపీ నాయకులతో భేటీ అయ్యారు. ఈ మేరకు ఆయన పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచనలు వివరించారు.

## హనుమాన్ జయంతి వేడుకలు

**దువ్వూరు, మే 12, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన దువ్వూరులోనూ చుట్టు ప్రక్కల గ్రామాల్లోనూ మంగళవారం వైభవంగా శ్రీ హనుమాన్ జయంతి వేడుకలను నిర్వహించారు. పాత దువ్వూరు లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నందు ఉదయం నుండి ప్రజలు, భక్తులు పాల్గొని ఆకు పూజలు, కుంకుమార్చన, హోమాలు నిర్వహించారు. అలాగే రామ్ సాయినగర్ లోని ఆంజనేయ స్వామి విగ్రహం వద్దను, గుడిపాడు లోను వివిధ గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయాలకు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు గావించారు.



## అనుమానాస్పద స్థితిలో యువతి మృతి

**దువ్వూరు, మే 12, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో మంగళవారం అనుమానాస్పద స్థితిలో వివాహపు యువతి గుండ్లకుంట రాధ(23) మృతి చెందింది. వివరాలు ఇలా ఉన్నాయి.. గుడిపాడుకు చెందిన రాధా అలాగే అదే గ్రామానికి చెందిన శ్రీనివాసులు రెడ్డి నాలుగు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. అనంతరం రెండు సంవత్సరాల సాఫీగా సాగిన వీరి సంసారం గత కొద్ది రోజులుగా మనస్పర్ధాలతో ఉండేవారు. ఆరు నెలల క్రితం ఇద్దరికీ మనస్పర్ధలు రావడంతో ప్రొద్దుటూరు పోలీస్ స్టేషన్ నందు కూడా పంచాయతీ జరిగినట్లు తెలిసింది. అందులో భాగంగా ఇటీవల ఇరువురు తరచూ వాగ్విదాలు చేసుకునే వారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే రాధను వారి కుటుంబ సభ్యులు తరచూ వేధించడంతో ఉరి వేసుకొని మరణించినట్లు బంధువులు ఫిర్యాదు చేశారు. రాధా తన భర్త ఇంటిలోనే ఉరి వేసుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు దువ్వూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ భూషణం తెలిపారు.



## మూగజీవులకు నీటి వసతి ఏర్పాటు

ఒంటిమిట్ట మే 12. ప్రభాతవార్త



మూగజీవులైన ఆవులకు మండల కేంద్రమైన ఒంటిమిట్ట పశువైద్యశాల లో పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు ఉమా నీటి వసతి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవికాలం కావడం చేత ఉష్ణోగ్రతలు దినదిన వర్తమానం అవుతుండడంతో మూగజీవాలకు నీటి వసతి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పశువైద్యశా ల లో ఉన్న నీటి తొట్టి శుభ్రం చేసి అందులో నీరు ఉంచడం జరిగిందన్నారు.

### నీట్ పేపర్ లీకేజీపై

## సమగ్ర విచారణ జరగాలి

ఎడ్యుకేషన్ మే 12. ప్రభాతవార్త :




దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ పరీక్షల్లో కొన్ని రాష్ట్రాలలో జరిగిన పేపర్ లీకేజీ ఘటన అత్యంత దురదృష్టకరమని, ఇది లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడటమేనని అఖిల భారత విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్ ఆందోళన వ్యక్తం చేశారు పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు రాత్రింబవళ్లు కష్టపడి చదివి పరీక్షలకు హాజరవుతుంటే, కొందరు అక్రమ మార్గాల్లో పేపర్లు లీక్ చేసి విద్యా వ్యవస్థను అవమానపరుస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇలాంటి ఘటనలు విద్యార్థుల్లో నిరాశ, ఆందోళన మరియు అన్యాయం భావనలను పెంచుతున్నాయని తెలిపారు.నీట్ పేపర్ లీకేజీ ఘటనపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో నిష్పక్షపాత విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీకి పాల్పడిన అధికారులు, మధ్యవర్తులు మరియు సంబంధిత ముఠాలపై కఠిన చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, నిర్లక్ష్యం వహిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ధనుంజయ రెడ్డి, రాయలసీమ కన్వీనర్ నరేంద్ర పాల్గొన్నారు.

### విశ్వహిందూ పరిషత్ మరియు బజరంగ్దళ్ ఆధ్వర్యంలో

## హనుమాన్ జయంతి వేడుకలు



ప్రొద్దుటూరు అర్బన్, మే 12 ప్రభాతవార్త

విశ్వహిందూ పరిషత్ మరియు బజరంగ్దళ్ ఆధ్వర్యంలో రామేశ్వరంలోని ముక్తి రామలింగేశ్వర దేవాలయం వద్ద పెద్ద సంఖ్యలో హిందువులంతా ఏకమై బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ముక్తి రామలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద నుంచి మొదలై రామేశ్వరం, వన్ టౌన్ సర్కిల్, గాంధీ రోడ్డు, టీబీ రోడ్డు, వైఎమ్మార్ కాలనీ, రాజీవ్ సర్కిల్, శివాలయం మీదుగా, రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద ఉన్నటువంటి అభయాంజనేయ స్వామి దేవాలయం వరకు ఈ శోభాయాత్ర వెయ్యి మంది మోటార్ వాహనాలతో హిందూ బంధువులు పెద్ద ఎత్తున ఎంతో అంగరంగ వైభవంగా చేరుకొని అనంతరం అక్కడ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అచలానంద ఆశ్రమ నిర్వాహకులు విరజానంద స్వామి మాట్లాడుతూ హనుమంతుని జయంతి రోజున హిందువులంతా ఇక్కడికి చేరుకొని ఐక్యమత్యం ప్రదర్శించడం చాలా సంతోషమన్నారు. ఇటువంటి హిందూ పండుగలకు హిందువులంతా కులాలకు అతీతంగా పాల్గొని మన ఐక్యతను చాటాలని ఆయన అన్నారు. హనుమంతుని శోభాయాత్రను జయప్రదం చేయడం చాలా సంతోషంగా ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్, బిజెపి నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు పొద్దుటూరు చుట్టుపక్కల పల్లెల నుంచి హిందూ బంధువులందరూ పాల్గొన్నారు.

## ఘనంగా హనుమజ్జయంతి వేడుకలు

ఒంటిమిట్ట మే 12 ప్రభాతవార్త



మండల కేంద్రమైన ఒంటిమిట్ట చెరువు కట్ట పైన అతి పురాతనంగా వెలిసిన శ్రీవీరాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం హనుమజ్జయంతి సందర్భంగా స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజామున ఆలయ అర్చకుడు ఏలేశ్వరం .గురుదీక్షి త్ శర్మ, ఏలేశ్వరం. బాల గురునాథ శర్మ (బాలు స్వామి) సూచనల మేరకు వీరాంజనేయ స్వామి మూలవిరాట్ కు పంచామృత అభిషేకాలు నిర్వహించి నూతన వస్త్రాలతో పుష్పాలతో దేదీప్యమానంగా తీర్చిదిద్ది భక్తులకు ఆలయ ప్రవేశం కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండలానికి చెందిన ప్రజలందరూ ఆలయానికి తరలివచ్చి తమ గోత్రనామాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అదేవిధంగా శ్రీ కోదండరామస్వామి ఆలయ అభిముఖంగా వెలిసిన సంజీవరాయ స్వామి ఆలయంలో టీటీడీ పర్యవేక్షణలో ఆలయ అర్చకులు సంజీవరాయునికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. పై కార్యక్రమాలను తిలకించుటకు పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి అర్చకులు స్వామి వారికి నిర్వహించే పూజలలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి తరించారు.

## పేకాట ఆడుతున్న 12 మంది అరెస్ట్

వీరాపునాయునిపల్లి మే 12 ప్రభాతవార్త

మండలంలోని వెంకటాపురం గ్రామ పొలాల్లో పేకాట ఆడుతున్న 12 మందిని, అరెస్ట్ చేసి వారివద్ద నుండి 42340/ నగదు మరియు 52 పేక ముక్కలు స్వాదినం చేసుకొని వారిపై కేసు నమోదు చ నమోదు చేసినట్లు ఎస్ఐబి కృష్ణయ్య తెలిపారు ఏ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## జిల్లా కోర్టు జిపిగా ఎం.సురేష్ కుమార్.

ఎడ్యుకేషన్ మే 12 ప్రభాతవార్త :



జిల్లా ప్రధాన న్యాయమూర్తి న్యాయస్థానమునకు ప్రభుత్వ లీడర్గా సీనియర్ న్యాయవాది ఎం. సురేష్ కుమార్ను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇతను ప్రభుత్వానికి సంబంధించిన కేసులను, జిల్లా కోర్టులో ప్రభుత్వం తరఫున ఆయన వాదించనున్నారు. ఇప్పటివరకు ఇంచార్జ్ జిపిగా ఆదినారాయణ రావు నుంచి బాధ్యతలు చేపట్టవలసి ఉన్నది. గవర్నమెంట్ లీడర్గా ఎంపికకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే నా పైన నమ్మకంతో నన్ను ప్రభుత్వ న్యాయవాదిగా నియమించిన, ముఖ్యమంత్రి చంద్రబాబుకి అలాగే ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ ఇతర నాయకులకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా అన్నదానం



ప్రొద్దుటూరు అర్బన్ మే 12 ప్రభాతవార్త

హనుమత్ జయంతి సందర్భంగా స్థానిక పాత బస్టాండ్లోని ఆంజనేయస్వామి గుడికి వచ్చిన భక్తులకు రాష్ట్ర బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి, 7వ వార్డు టిడిపి ఇన్చార్జి గుండ్లూరు వెంకటరమణ ఆధ్వర్యంలో మంగళవారం 600 మందికి అన్నదానం నిర్వహించారు. మంగళవారం స్థానిక గోకుల్ నగర్ నుంచి మేళ తాళాలతో వస్త్రాలు, పూజా సామాగ్రి తీసుకొని పాత బస్టాండ్ లోని ఆంజనేయ స్వామి విగ్రహానికి ఘనంగా పూజల నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, షేక్ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్, మాజీ మండలాధ్యక్షుడు నంద్యాల రాఘవరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, టిడిపి పట్టణాధ్యక్షుడు చెల్లా రాజగోపాల్ యాదవ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నారం రామ్మోహన్ రెడ్డి,మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ రాజువారి వెంకటసుబ్బయ్య, ఎన్జీవో ప్రెసిడెంట్ రామసుబ్బయ్య, రజక సంఘం నాయకుడు చెనరాయుడు, చంటి, గంగాధర్, గోకుల్నగర్ టిడిపి కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## గండి క్షేత్రంలో సతీసమేతంగా పాల్గొన్న బీటెక్ రవి



వేంపల్లి మే 12 ప్రభాతవార్త

హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈరోజు గండి క్షేత్రంలో అత్యంత వైభవంగా జరిగిన మహాకుంభాభిషేక మహోత్సవంలో పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) మరియు పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి సతీసమేతంగా పాల్గొన్నారు. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అభిషేక కార్యక్రమాల్లో భక్తిశ్రద్ధలతో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో వెంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డిమండల కన్వీనర్ మునిరెడ్డి, దేవస్థానం చైర్మన్ వెంకటస్వామి,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష రద్దు దురదృష్టకరం

వేంపల్లె మే 12 ప్రభాతవార్త



దాదాపు 22 లక్షల మంది విద్యార్థులు వ్రాసిన, ఎంతో ప్రతిష్టాత్మకమైన 2026 నీటి పరీక్ష పేపర్ లీక్ అవడం నీట్ పరీక్షను రద్దు చేయడం చాలా దురదృష్టకరం, శోచనీయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ తులసి రెడ్డి అన్నారు. మోడీ ప్రభుత్వ వైఫల్యానికి ఇది ఒక మచ్చుతునక అన్నారు. మోడీ 12 ఏళ్ల పాలనలో దాదాపు 89 సార్లు పరీక్ష పేపర్లు లీక్ అయ్యాయని, పరీక్షలు రద్దు అయ్యాయని తులసి రెడ్డి అన్నారు.పిల్లికి చెలగాటం ఎలుకకు ప్రాణ సంకటం అన్నట్లుంది మోడీ పాలన తీరు అని తులసి రెడ్డి ఎద్దేవా చేశారు. లక్షలాది మంది విద్యార్థులు,వారి తల్లిదండ్రులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. మాటలు కోటలు దాటుతున్నాయి, తెద్దు గడప దాటడం లేదు అన్నట్లు ఉంది మోడీ పాలనా తీరు. పరీక్షలు కూడా పకడ్బందీగా నిర్వహించలేని పనికిమాలిన ప్రభుత్వంగా మోడీ ప్రభుత్వం తయారు అయిందని తులసి రెడ్డి మండిపడ్డారు. దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాదిమంది విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు నరేంద్ర మోడీ ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

## నర్సుల సేవలు అమూల్యం, వెలకట్టలేనివి



వేంపల్లి మే 12 ప్రభాతవార్త

నర్సుల సేవలు అమూల్యం,వెలకట్టలేనివని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. మంగళవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని వేంపల్లిలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సేవ చేస్తున్న సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ నాగమణిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, అటువంటి ఆరోగ్యాన్ని ప్రజలకు అందించేవారు డాక్టర్లతో పాటు నర్సులని అన్నారు. వైద్య రంగంలో కీలకమైన నర్సు వృత్తికి గౌరవాన్ని,హుందాతనాన్ని తీసుకొచ్చిన స్వర్గీయ ఫ్లోరెన్స్ నైటింగేల్ పుట్టినరోజును అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో 1965 నుంచి జరుపుకుంటున్నారని తులసిరెడ్డి వివరించారు. ఆరోగ్య రక్షణలో నర్సులు అందించే తోడ్పాటును గుర్తుకు చేసుకోవడం ఈరోజు ముఖ్య ఉద్దేశం అన్నారు. కోవిడ్ సమయంలో నర్సులు అందించిన సేవలు ప్రశంసనీయం. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రజల ప్రాణాలను కాపాడే దేవదూతలు, ప్రాణదాతలు, ఆరోగ్య మాతలు నర్సులు అని తులసి రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో తులసి రెడ్డి సతీమణి శ్రీమతి నర్రెడ్డి అలివేలమ్మ,కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం, పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ధ్రువ కుమార్ రెడ్డి, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామకృష్ణ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, బద్రీనాథ్, వేమా రాజా, వేమయ్య గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ అభయ ఆంజనేయ స్వామి జయంతి

ప్రొద్దుటూరు అర్బన్ మే 12 ప్రభాతవార్త



స్థానిక దువ్వూరు రోడ్డులోని మంజునాథ కాలనీ పాత అమృత నగర్ ఎదురుగా శ్రీ అభయ ఆంజనేయస్వామి విగ్రహానికి హనుమత్ జయంతి సందర్భంగా మంగళవారం ఉదయం భక్తులు అభిషేకం చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ విగ్రహానికి వెండి కిరీటాన్ని తులసి రామకృష్ణ,తులసి ఇందుమతి వారి కుటుంబ సభ్యులు ఆలయ అర్చకులు సుధాకర్ స్వామి ద్వారా అందజేశారు. రాజుపాలెం మండలం పర్లపాడు గ్రామానికి చెందిన చెక్కభజన కళాకారులు కోలాట భజనలు ఆలపించి భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు. నిర్వాహకుల ఆధ్వర్యంలో మధ్యాహ్నం దాదాపు 1000 మంది భక్తులకు అన్న ప్రసాదం అందించారు.

# టిడిపి నాయకుల ఇసుక దోపిడీపై తక్షణమే చర్యలు చేపట్టాలి

### మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి డిమాండ్

ప్రొద్దుటూరు మే 12 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మండలం చౌడూరు గ్రామ పరిధిలోని పెన్నా నది లో టిడిపి నాయకులు చేస్తున్న ఇసుక దోపిడీని తక్షణమే అధికారులు అరికట్టాలని, లేదంటే తానే స్వయంగా అరికట్టే ప్రయత్నం చేస్తానని మాజీ ఎమ్మెల్యే వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం మండలంలోని చౌడూరు గ్రామంలో ఏపీఐఐసీ భూముల వద్ద ఆయన విలేఖరులతో మాట్లాడుతూ గతంలో ఈ భూములను చౌడూరు గ్రామానికి చెందిన దాదాపు 20 మంది రైతులు ఇసుక తిన్నెలను సరి చేసుకుని, నల్లమట్టి తోలి, పైపు లైన్ సదుపాయం కల్పించుకొని ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి వ్యవసాయానికి అనువుగా మార్చుకొని, బ్రతుకుదెరువు కోసం వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తరుణంలో, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పేరుతో, ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఈ ప్రాంతాన్ని ప్రతిపాదించారని, గత 3 నెలల క్రితం కూడా తాము అడ్డు చెప్పి రైతులకు సహజ న్యాయం క్రింద నష్టపరిహారం, ప్రత్యామ్నాయ భూమి చూపడం వంటి పనులు చేయలేదని చెబితే అధికారులు, పోలీసుల సహాయంతో తమని నిలువరిస్తే తాము కోర్టును ఆశ్రయించామని, ఇందుకు గానూ కోర్టు నుంచి స్టేటస్ కో ఆర్డర్ వచ్చిందని వివరించారు. కావున ఇక్కడ పనిచేసే అధికారులు ప్రతి రోజు ఇక్కడి నుండి ఎమ్మెల్యే, అతని కుమారుడు నంద్యాల కొండారెడ్డి ఇతర ప్రాంతాలకు ఇసుక తరలించి సొమ్ము చేసుకుంటున్న విధానాన్ని ఆపేయాలని తెలిపారు. రైతులను ఇబ్బంది పెట్టిన వారు భవిష్యత్తులో అయినా ఇబ్బంది పడక తప్పదన్నారు. ఈ ఏటి ప్రాంతంలో ఇసుక తరలించడం వలన చౌడూరు, కాకిరేనిపల్లె, శంకరాపురం, రంగసాయిపురం గ్రామాలకు నీటి ఎద్దడి, పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఈ భూమి అనువైనది కాకపోవడంతో పాటు నీరు వస్తే ప్రజలకు ఇబ్బంది కలిగే ప్రమాదం ఉందని వివరించారు. కావున అధికారులు కోర్టు తీర్పు ను గౌరవించాలని తెలిపారు. 8 వారాలలో వారి వివరణ తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ మెట్టుపల్లె ప్రభాకర్ రెడ్డి, పట్టణ వైసీపీ అధ్యక్షుడు భూమి రెడ్డి వంశీధర్ రెడ్డి, మండల వైసీపీ అధ్యక్షుడు మార్తల ఓబులరెడ్డి, వైసీపీ శ్రేణులు, చౌడూరు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

### ఏపీపీఎస్సీ ఉద్యోగాలకు వయోపరిమితి

## 46 ఏళ్లకు పెంచాలి

ఎడ్యుకేషన్ మే 12 ప్రభాతవార్త :

ఏపీపీఎస్సీ ఉద్యోగాలకు ప్రస్తుతం అమలులో ఉన్న 42 ఏళ్ల గరిష్ఠ వయోపరిమితిని 46 ఏళ్లకు పెంచాలని, నిరుద్యోగ యువతకు న్యాయం జరిగేలా పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకోవాలని పీడీఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న పత్రిక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ నేపథ్యంలో రానున్న ఏపీపీఎస్సీ నోటిఫికేషన్లకు వయోపరిమితి పెంపు అవసరమని ఆయన పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ సక్రమంగా జరగకపోవడంతో అనేక మంది అభ్యర్థులు వయోపరిమితి దాటిపోయి అవకాశాలు కోల్పోయారని తెలిపారు.డీఎస్సీ నియామకాలలో 44 ఏళ్ల వరకు సడలింపు ఇస్తున్న ప్రభుత్వం, ఏపీపీఎస్సీ ఉద్యోగాలకు కూడా 46 ఏళ్ల వరకు వయోపరిమితి పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేద, మధ్యతరగతి నిరుద్యోగ యువత ఎన్నో ఏళ్లుగా ఉద్యోగాల కోసం సిద్ధమవుతోందని, భారీ స్థాయిలో నోటిఫికేషన్లు విడుదల చేయనున్న ఈ సమయంలో ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్యూ నాయకులు మనోజ్, ఆరిఫ్ పాల్గొన్నారు.

### బద్వేల్లో నేడు మూడు గంటల పాటు

## విద్యుత్ సరఫరా అంతరాయం

బద్వేలు అర్బన్ ,మే 12, ప్రభాతవార్త

పట్టణంలోని 33/11 కేవీ సబ్స్టేషన్లో కొత్త బ్రేకర్ ఏర్పాటు పనుల కారణంగా మే 13న విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. కుళ్లాయప్ప, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. మేరీ షర్మిల రాణి ఒక ప్రకటనలో వెల్లడించారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## దేశ ప్రయోజనాల కోసం ప్రధాని నిర్ణయాలు

పులివెందుల,మే 12, ప్రభాత వార్త :




పేర్ని నాని ఇటీవల దేశ ప్రధానిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను బీజేపీ పట్టణ అధ్యక్షులు వై. నవీన్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం పట్టణంలోని భాజపా కార్యాలయం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, రాబోయే తరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రధాని తీసుకుంటున్న నిర్ణయాలు, చేస్తున్న వ్యాఖ్యలు పూర్తిగా దేశ ప్రయోజనాల కోసమేనన్నారు. అలాంటి నాయకుడిపై సరైన అవగాహన లేకుండా వ్యక్తిగత విమర్శలు చేయడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు. దేశ ప్రధాన భద్రతా వ్యవస్థ, కేంద్ర భద్రతా నిబంధనలు ఎంత కీలకమైనవో తెలియకుండా వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం సరికాదని నవీన్ విమర్శించారు. దేశ ప్రధానిపై మాట్లాడే ముందు కనీస రాజకీయ అవగాహన, బాధ్యత ఉండాలని సూచించారు. రాజకీయ లాభాల కోసం దేశ నాయకత్వాన్ని అవమానించేలా మాట్లాడటం ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పాలనలో అనేక తప్పిదాలు జరిగాయని, ప్రజలు ప్రస్తుతం తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. అభివృద్ధి, ఉపాధి అవకాశాలు, సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి పెట్టాల్సిన నాయకులు తమ వైఫల్యాలను మర్చిపించేందుకు కేంద్ర ప్రభుత్వం, ప్రధానిపై విమర్శలు చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఎంతవరకు అమలు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రజల విశ్వాసాన్ని సంపాదించి తిరిగి అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలని, అనవసర విమర్శల ద్వారా రాజకీయ ప్రయోజనం పొందాలని చూడటం వల్ల ఉపయోగం లేదని నవీన్ స్పష్టం చేశారు. దేశం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రధానిపై మాట్లాడే స్థాయికి వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు ఇంకా ఎదగలేదని ఘాటుగా వ్యాఖ్యానించారు. దేశ ప్రయోజనాలు, జాతీయ భద్రత, ఆర్థిక అభివృద్ధి విషయంలో ప్రధాని తీసుకుంటున్న నిర్ణయాలకు భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ పూర్తి మద్దతు ఇస్తుందని నవీన్ తెలిపారు. దేశ నాయకత్వాన్ని అవమానించేలా మాట్లాడే వారికి ప్రజలు తగిన సమయంలో తగిన తీర్పు ఇస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చ నాయకులు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# హనుమజ్జయంతి వేడుకలతో కిటకిటలాడిన ఆలయాలు

### ఆకట్టుకున్న భక్తుల తాళాల భజనలు, కోలాటం ఆకర్షణ.... అన్నదాన కార్యక్రమాల్లో భారీగా పాల్గొన్న భక్తులు

పులివెందుల, మే 12 ప్రభాత వార్త :





హనుమజ్జయంతిని పురస్కరించుకుని పులివెందుల పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయాలు మంగళవారం భక్తులతో కిటకిటలాడాయి. పట్టణంలోని తూర్పు ఆంజనేయస్వామి ఆలయం, పడమటి ఆంజనేయస్వామి ఆలయం, కోతి సమాధి ఆంజనేయస్వామి ఆలయం, పీడబ్ల్యూడీ ఆంజనేయ స్వామి ఆలయం, అడ్డగుట్ట ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక వేడుకలు ఘనంగా నిర్వహించారు. హనుమజ్జయంతి సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి ఆకుపూజలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆయా ఆలయాల్లో నిర్వహించిన తాళాల భజనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పట్టణంలోని తూర్పు ఆంజనేయస్వామి ఆలయం సహా పలు ఆలయాలను మున్సిపల్ ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాలు గంగాధరరెడ్డి, కొంగనపల్లె మురళి, హరి తదితరులు సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో భారీ స్థాయిలో అన్నదానం నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో వైఎస్సార్సీపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

**ఆకట్టుకున్న కోలాటం..** స్థానిక పడమటి ఆంజనేయస్వామి ఆలయం, అడ్డగుట్ట ఆంజనేయస్వామి ఆలయాల వద్ద హనుమజ్జయంతి సందర్భంగా నిర్వహించిన కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం స్వామివారిని ప్రత్యేక పల్లకిలో ఊరేగింపుగా తీసుకెళ్లి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. డప్పు వాయిద్యాల నడుమ కోలాహలంగా సాగిన ఈ గ్రామోత్సవం భక్తిశ్రద్ధలతో ముగిసింది.

### వ్యతిరేక దిశలో వాహనాలను నడిపి

## ప్రమాదాల బారిన పడకండి



మైదుకూరు మే 12, ప్రభాతవార్త:

మైదుకూరు పట్టణ వాహనదారులు ఇతరులు రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ఎన్ హెచ్ 67 రహదారి నుండి ఎన్ హెచ్ 40 కడప కర్నూలు జాతీయ రహదారిలోనికి వ్యతిరేక దిశలో ప్రయాణిస్తున్న వారిని నివారించడంలో భాగంగా రహదారిపై ప్లాస్టిక్ బొల్లార్డ్స్ పట్టణ సిఐ రమణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.అనంతరం సిఐ రమణారెడ్డి మాట్లాడుతూ వాహనదారులు ఇతరులు వ్యతిరేక దిశలో వాహనాలను నడిపి ప్రమాదాల బారిన పడకూడదని, ట్రాఫిక్ నియమాలు పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ చిరంజీవి మరియు వెంకట రమణ, పోలీసులులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి

కలసపాడు, మే 12 ప్రభాతవార్త:



మండలంలోని మహానంది పల్లె కొన్ని సంవత్సరాల క్రితం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ఉండేది. ఆ దేవాలయంలో మంగళవారం హనుమాన్ జయంతి ఘనంగా నిర్వహించారు. భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి, దేవాలయంలో భజనలు పూజా కార్యక్రమం చేశారు. అక్కడ పురాతనమైన ఆంజనేయస్వామి రాయితో నిర్మించిన శిలాఫలకం ఉన్నది అది కొన్ని సంవత్సరాల నుంచి మహానంది పల్లె దేవాలయం అంటే మండలంలోని ప్రజలందరికీ అక్కడికి పోతే కోరికలు తీరుతాయని అనుకునేవారు.

## పరిశుద్ధ పాలు దేవాలయాన్ని సందర్శించిన డిఇఇ



కలసపాడు, మే 12 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన కలసపాడు లో సగిలేరు నది ఒడ్డున ఉన్న ఎస్పిజి పరిశుద్ధ పేతురు, పరిశుద్ధ పౌలు దేవాలయాన్ని ఏపీఎస్పీడీసీఎల్ డిఇఇ బైరి రవి కుమార్ మంగళవారం సందర్శించారు. చర్చి కమిటీ సభ్యులతో పలు అంశాలపై చర్చించారు. శివాలయం దగ్గర ఉన్న100 కెవి విద్యుత్ నియంత్రికను పునరుద్ధరిస్తామన్నారు. నూతనంగా వచ్చిన డిఇఇ బైరి రవికుమార్ ని చర్చి కమిటీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్. సింగమల ఆశిష్ గాబ్రియేల్, రెవరెండ్ అక్కిదాసరి జాన్సన్ విజయ్ కుమార్,పెద్దిటీ సైమన్ సత్యబాబు, పల్లవోలు కమలాకర్, పబ్బతి ప్రసన్న కుమార్, కారు .జె.ప్రవీణ్ కుమార్, చిన్నకందుకూరిరిచర్డ్స్, డిపార్ట్మెంట్ కాంట్రాక్టర్ జయరాములు పాల్గొన్నారు.

## జయ జయ రఘువీర సమర్థ

ప్రొద్దుటూరు క్రైం, మే 12, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఉప్పరపల్లి క్షేత్రం శ్రీసద్గురు సమర్థ నారాయణ ఆశ్రమం మరియు గోశాలలో శ్రీ హనుమజ్జయంతి పర్వదినం పురస్కరించుకొని శ్రీ ప్రతాపస్వామి మారుతీస్వామి వారికి విశేషంగా పంచాయతీలలో మరియు వివిధ సుగంధ ద్రవ్యములతో శ్రీ రుద్రమణ్యాసూక్త హనుమాన్ చాలీసా అభిషేకం నిర్వహించారు. భక్తాదులచే హనుమాన్ చాలీసా పారాయణం రామనామ భజనలు కీర్తనలు గోపూజ నిర్వహింపజేశారు. శ్రీ ప్రతాపమారుతీస్వామి వారిని విశేషంగా అలంకరించి అర్చన మహానివేదన మహా మంగళహారతి నిర్వహించి భక్తాదులకు తీర్థ ప్రసాదాలు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.



## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**చిన్నమండెం మే 12 ప్రభాతవార్త:** హనుమాన్ జయంతి సందర్భంగా మంగళవారం మండలంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాలలో హనుమాన్ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. చిన్నమండెం మండల కేంద్రంలోని ఆలయంలో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. రామనామ స్మరణతో ఆలయ పరిసరాలు భక్తితో మారుమోగాయి.అలాగే మండలంలోని చాకిబండ, గుట్టమోటు. తవటపల్లి తదితర గ్రామాల్లో వెలసిన ఆంజనేయ స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.తీర్థ ప్రసాదాలు అందజేశారు.అన్నదానం చేశారు.

## పంచభూతాలు ఉన్నంతవరకు హనుమంతుడు ఉంటాడు



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న హిందూ ఐక్యవేద ధర్మకర్తలు

**లక్కిరెడ్డిపల్లి, మే 12, ప్రభాతవార్త:** ఈ భూమిపైన పంచభూతాలు ఉన్నంతవరకు చిరంజీవి ఆంజనేయస్వామి స్థిర కాలంగా ఉంటాడని హిందూ ఐక్యవేదిక బిజెపి సీనియర్ నాయకుడు కృష్ణ పేర్కొన్నారు. హనుమాన్ జయంతి పురస్కరించుకొని మంగళవారం లక్కిరెడ్డిపల్లి లో బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ భూమిపైన ఏడు మంది చిరంజీవిలు బ్రతికే ఉన్నారని అందులో హనుమంతుడు ఆంజనేయస్వామి ఒకరని చెప్పుకోవచ్చు అన్నారు. రామాయణంలో సీతారామలక్ష్మలతో పాటు ఆంజనేయ స్వామి ది ఒక కట్టమని అందుకాయనను ప్రతిరోజు ప్రతి ఇంటిలోనూ ఆరాధిస్తూ ఉంటారని ఆయన కొనియాడారు. హిందూ ధర్మాన్ని కాపాడి హిందూ ధర్మ కోసం భగవంతుడు చిరంజీవి స్థిర కాలంగా ఉంటాడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పసుపులేటి ఆంజనేయులు, పద్మ, రవి వెంచర్ల ఆంజనేయులు, బీసీ సంఘం నాయకులు విజయభాస్కర్, రామకృష్ణ, మసయ్య, వీరాంజనేయులు, శ్రీనివాసులు, రవి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కాలువల్లో స్తంభించిన మురుగునీరు

### ఇబ్బందులు పడుతున్న ప్రజలు



స్తంభించిన మురుగునీరు

**మదనపల్లె, మే 12 ప్రభాతవార్త :** బెంగుళూరు రోడ్డులోని కోర్టు, ఇరిగేషన్ కార్యాలయం ముందున్న మురుగునీటి కాలువల్లో మురుగునీరు స్తంభించడంతో దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మురుగునీరు పూర్తిగా కాలువల్లో పారకుండా నిలిచిపోవడం వల్ల దుర్వాసన ఎక్కువ అవుతోంది. ఈకాలువ పక్కనే ప్రభుత్వ కార్యాలాయాలు, కోర్టు ఉండడం వల్ల నిత్యం ప్రజలు సంచరిస్తూ ఉంటారు. దీంతో పాటు పట్టణంలో పలు ప్రాంతాల్లో మురుగునీరు నిలిచి పోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో మురుగునీరు రోడ్ల పైకి వస్తుండడంతో వాహనదారులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పుడో నిర్మాణపనులు చేసిన కాలువలు ఇరుకుగా ఉండడం వల్లే మురుగునీరు ప్రవహించకుండా పోతోంది. మున్సిపల్ అధికారులు స్పందించి స్తంభించిన మురుగునీటిని బయటకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## మదనపల్లెలో వలస కార్మికుల వివరాల నమోదు తప్పనిసరి : డీఎస్పీ పావని



**మదనపల్లె క్రైమ్, మే 12: ప్రభాతవార్త.** పట్టణ శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నివారణలో భాగంగా ఇతర రాష్ట్రాల నుండి వచ్చే వలస కార్మికుల వివరాలను తప్పనిసరిగా పోలీసు స్టేషన్‌లో నమోదు చేయాలని మదనపల్లె డీఎస్పీ పావని తెలిపారు. మంగళవారం డీఎస్పీ విలేకరులతో మాట్లాడుతూ మదనపల్లె పట్టణంలో భవన నిర్మాణం, హోటళ్ళు, ఇటుక బట్టీలు, గృహ సేవలు, ఇతర వృత్తులలో వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన అనేకమంది కార్మికులు జీవనం సాగిస్తున్నారన్నారు. ప్రజల భద్రత దృష్ట్యా ప్రతి కార్మికుడి పూర్తి సమాచారం పోలీసుల వద్ద ఉండటం చట్టబద్ధమైన అవసరమన్నారు. కాంట్రాక్టర్లు, యజమానులు తమ వద్ద పనిచేసే ఇతర రాష్ట్రాల కార్మికులను మూడు రోజుల్లోగా సంబంధిత పోలీసు స్టేషన్‌లో హాజరుపరచాలన్నారు. కార్మికుని పేరు, తండ్రి పేరు, ఆధార్ కార్డు, మొబైల్ నంబర్, స్వస్థల చిరునామా, ఫోటోలతో కూడిన వివరాలను పోలీసు శాఖ నిర్దేశించిన ప్రొఫార్మాలో సమర్పించాలన్నారు. పోలీసుల తనిఖీల్లో కార్మికుల వివరాలు నమోదు కాలేదని తేలితే, సంబంధిత యజమానులు, కాంట్రాక్టర్లపై చట్టపరమైన చర్యలు తప్పవని డీఎస్పీ హెచ్చరించారు. ఇటీవల కాలంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కార్మికుల ముసుగులో అనుమానాస్పద కార్యకలాపాలకు పాల్పడుతున్న సందర్భాలు ఉన్నాయని, నేరాలను అదుపు చేసేందుకు ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. పట్టణ ప్రజలు, వ్యాపార సంస్థల యజమానులు ఈ ప్రక్రియలో భాగస్వాములై శాంతిభద్రతల కాపాడాలని డీఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## బి కొత్తకోటలో అంబరాన్నింటిన హనుమజ్జయంతి వేడుకలు

### గట్టునుండి బి కొత్తకోట వరకు భారీ స్కూటర్ ర్యాలీ



**బి కొత్తకోట మే 12 ప్రభాతవార్త** బి కొత్తకోట మండలంలో మంగళవారం హనుమజ్జయంతి ఉత్సవాలు అంబరాన్నంటాయి. ఉదయం బీ కొత్తకోట నుండి శ్రీరామ భక్తులు, ఆంజనేయ స్వామి భక్తులు, హిందూ సోదరులు, ప్రజలు స్వచ్ఛందంగా తమ ద్విచక్ర వాహనాలతో బి కొత్తకోట మండలంలోని గట్టు పంచాయితీ మొగసాలమర్రి నుండి వందలాదిగా యువత కాషాయ హనుమంతుని జెండాల రెపరెపలతో సుమారు 15 కిలోమీటర్లు వెయ్యి స్కూటర్ల ర్యాలీతో బి కొత్తకోట నగర పంచాయతీ పురవీధుల్లో చెక్కర్లు కొట్టారు. అనంతరం ఈ భారీ ర్యాలీతో యువత ఆంజనేయస్వామి ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా యువత పెద్ద ఎత్తున జై హనుమాన్, జైశ్రీరామ్, వందేమాతరం నినాదాలతో బి కొత్తకోట నగర పంచాయతీలోని పురవీధులు మారు మ్రోగాయి.అనంతరం జ్యోతి చౌక్ వద్ద హనుమజ్జయంతి ఉత్సవాలలో భాగంగా ఆంజనేయ స్వామికి పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు, కర్పూర హారతులు సమర్పించారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున అనుమతి జయంతి ఉత్సవాలు హిందూ సోదరులు ఘనంగా జరుపుకున్నారు.

# జాతీయ రహదారికి ఇల్లు స్థలాలు కోల్పోయిన వారికి పరిహారం అందేటట్లు చూస్తాం

### రాయచోటి ఆర్డీవో శ్రీనివాసులు



లక్కిరెడ్డిపల్లిలో నేషనల్ హైవే రోడ్డును పరిశీలిస్తున్న ఆర్డీవో శ్రీనివాసులు

**లక్కిరెడ్డిపల్లి, మే 12, ప్రభాతవార్త:** వేంపల్లి రాయచోటి జాతీయ రహదారికి ఇల్లు స్థలాలు కోల్పోయిన వారికి పరిహారం అందేటట్లు చూస్తావని రాయచోటి ఆర్డీవో శ్రీనివాసులు పేర్కొన్నారు మంగళవారం లక్కిరెడ్డిపల్లి లో సుమారు 20 కుటుంబాలకు సరైన పరిహారం అందలేదని వారు తాసిల్దార్ కు కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన న్యాయం జరగలేదని అన్నారు రోడ్డుకు ఇల్లు స్థలాలు కోల్పోయిన వారితో మాట్లాడారు ఈ సందర్భంగా ఆర్డిఓ శ్రీనివాసులు బాధితులతో మాట్లాడుతూ ఆరేళ్ల క్రితం ఇంటికి రోడ్డుకు 15 మీటర్లు అని చెప్పి పాయింట్ పెట్టారని అయితే ప్రభుత్వం పాయింట్ పెట్టిన కంటే ఎక్కువ స్థలాన్ని పడగొడుతున్నారని బాధితులు వాపోయారు అంతేకాకుండా సరైన ప్రభుత్వ నుంచి పరిహారం అందడం లేదని డ్రైనేజ్ కాలువకు ఇంటికి గతంలో ఐదు మీటర్లు చెప్పి ప్రస్తుతం ఏడు మీటర్లు పడగొడుతున్నారని ఉన్న ఇల్లు కోల్పోతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు అంతేకాకుండా కొంతమందికి ఇంకా ఇప్పటివరకు పరిహారం అందడం లేదని కార్యాలను చుట్టూ తిరిగి నా న్యాయం జరగలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు పరిహారం పూర్తి స్థాయిలో ఇచ్చేంతవరకు తమ ఇళ్లను పడకొట్టమని దీర్ఘించుకోస్తున్నారు ప్రభుత్వం నిబంధన ప్రకారం పరిహారం అందుతుందని రోడ్డుకు ఎంత స్థలం కోల్పోతున్నారు అంత స్థలానికి ప్రభుత్వం పరిహారం ఇస్తుందన్నారు ఇంకా కొన్ని ఇల్లు కోర్టులో ఉన్నాయని కొన్ని ఇళ్లకు సర్వే నెంబర్లు సక్రమంగా లేవని అటువంటి వాటికి పరిహారం రావడం లేదని ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి తొందరలో బాధితులకు పరిహారం అందేటట్లు చూస్తామన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ క్రాంతికుమార్ నేషనల్ హైవే డిఈ చంద్రశేఖర్ రెడ్డి డిఐఎస్ గురువు రెడ్డి ఏ ఈ హరిబాబు మండల్ సర్వే సుస్మిత వీఆర్వోలు విఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# రౌద్రాల అంకాలమ్మ, గంగమ్మ జాతర ప్రారంభం



ప్రత్యేక అలంకరణలో రౌద్రాల అంకాలమ్మ, చాందినీ బండ్ల ఊరేగింపు

**పీలేరు, మే 12 ప్రభాతవార్త:** స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో వెలసిన శ్రీ రౌద్రాల అంకాలమ్మ గంగమ్మ జాతర మంగళవారం ప్రారంభమైంది. మంగళవారం ఉదయం అమ్మ వారికి అభిషేకం, అలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు బోణాలు ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించి మొక్కుబడులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ కె. రామకృష్ణారెడ్డి, భక్తులు పాల్గొన్నారు. అలాగే స్థానిక తిరుపతి రోడ్డు మార్గంలో శ్రీ నల్లగంగమ్మ అమ్మవారి గంగజాతర ఘనంగా నిర్వహించారు. సోమవారం రాత్రి నుంచి చాందినీబండ్లు, సాంస్కృతిక కార్యక్రమాలు ఊరేగింపు చేపట్టారు. ఆలయ ప్రదక్షిణలు నిర్వహించి మొక్కుబడులు చెల్లించారు.

# మండలంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**రామసముద్రం మే 12 ప్రభాతవార్త** మంగళవారం హనుమాన్ జయంతి నీ పురస్కరించుకొని మండల కేంద్రంలోని బజారు వీధిలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం, తిరుమల రెడ్డిపల్లె సీతారామాంజనేయ స్వామి, మండలంలోని పలు ఆలయాల్లో ఉదయం సుప్రభాత ఆరాధన, అనంతరం వివిధ ఫల రసాలతో, పంచామృత అభిషేకం, సింధూరాభిషేకంను ఘనం గా నిర్వహించారు, ఈసంద ర్భంగా ఆలయ ప్రదాన అర్చకులు కులశేఖర్ బటర్ ఆధ్వర్యంలో అనిల్ స్వామి, హరిప్రసాద్, శ్రీనివాస్ ఆచార్ లు స్వామివారికి అభిషేకం, బజారు వీధిలో కొలువైన శ్రీ ఆంజనేయ స్వామి వారికి ఆలయ అర్చకులు కులశేఖర్ బటర్,శ్రీ రామ తారక హోమం, శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం ఘనంగా నిర్వహించిన అనంతరం విశేష అలంకరణ, తమలపాకులతో అర్చన కార్యక్రమం ను నిర్వహించారు. అనంతరం స్వామి వారికి మహనివేదన, హారతి మంత్ర పుష్పం, తీర్థ ప్రసాద గోష్ఠి, తీర్థ ప్రసాధాలు వితరణ చేశారు. పూజలో పాల్గొన్న భక్తులకు స్వామివారి ఫలప్రసాదం ను అందచేశారు. ఈకార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు.పలు గ్రామాల్లో వెలిసిన శ్రీ ఆంజనేయస్వామి ఆల యాలు వద్ద భజనలు నిర్వహించడం జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు.

# నిబంధనల అమలులో ఆర్టీసీ డిఎం

### చట్టాలు అందరికీ సమానంగా వర్తించాలి: సిపిఐ, ఏఐటీయూసీ



డిఎంతో మాట్లాడుతున్న టీ.ఎల్ వెంకటేష్ పెద్దిరెడ్డి కవితా రెడ్డి

**పీలేరు మే 12 ప్రభాతవార్త:** స్థానిక డిపో పరిధిలోని షాపుల విషయమై డిపో మేనేజర్ తో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్. వెంకటేష్, ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యురాలు పెద్దిరెడ్డి కవితా రెడ్డిలు మాట్లాడుతూ "బస్ స్టాండ్‌లో ఒక షాపు సీజ్ చేయడం పట్ల మాకు కొన్ని సందేహాలు ఉండేవి. షాపుదారుడు మా దగ్గరకు వచ్చి తన ఆవేదన చెప్పుకున్నాడు. ఆ విషయమై మంగళ వారం డిఎంను కలిసి మాట్లాడిన తర్వాత వారు మర్యాదపూర్వకంగా పూర్తి వివరణ ఇవ్వడం జరిగింది. డిఎం చెప్పిన దాని ప్రకారం, ఎవరినీ ఉద్దేశ పూర్వకంగా టార్గెట్ చేయలేదు నిబంధనలకు విరుద్ధంగా ఆర్టీసీ ఆవరణలో మాంసం విక్రయిస్తున్న షాపుదారుడికి లీగల్‌గానే నోటీసులు జారీ చేసి, 15 రోజులు గడువు ఇవ్వడం జరిగింది అయినా వారు సమాధానం ఇవ్వ కుండా, షాపు తీయకుండా యథావిధిగా మాంసం అమ్ముతుండటం వలన తప్పనిసరి పరిస్థితుల్లో నిబంధనల ప్రకారం సీజ్ చేయాల్సి వచ్చిందని తెలిపారు. ఇందులో ఎటువంటి వ్యక్తిగత కక్షలు లేవని స్పష్టం చేశారు. అంతే కాకుండా, నిబంధనలు ఉల్లంఘిస్తున్న దాదాపు 30 షాపులకు కూడా ఇప్ప టికే నోటీసులు జారీ చేశామని, వారు కూడా సమాధానం చెప్ప కుండా, నిబంధనలు పాటించకుండా వ్యవహరిస్తే వారి పైన కూడా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని డిఎం స్పష్టంగా చెప్పడం హర్ష ణీయం. ఏఐటీ యూసీ రాష్ట్ర సమితి సభ్యురాలు పెద్దిరెడ్డి కవితా రెడ్డి మాట్లాడుతూ డిఎం మాతో పీలేరు బస్ స్టాండ్ అభివృద్ధికి సంబంధించిన భవిష్యత్ ప్రణా ళికను, ప్రయాణికుల సౌకర్యార్థం కల్పించబోతున్న నూతన వసతుల గురించి వివరంగా తెలియజేశారు. ప్రయాణికులకు మెరుగైన మోలిక సదుపాయాలు కల్పించాలనే వారి సంకల్పం అభినందనీయం. మేము గట్టిగా కోరుతున్నది ఒక్కటే చట్టాలు అందరికీ సమానంగా వర్తించాలి ఒకరిపై చర్యలు తీసుకుని మరొకరిని వదిలేస్తే అది పక్షపాతం అవుతుంది. డిఎం చెప్పినట్టు నిబంధనలు ఉల్లంఘించే ప్రతి ఒక్కరిపై, ఆ 30 షాపులతో సహా, ఎలాంటి తారతమ్యం లేకుండా చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో పేద షాపుదా రుల జీవనోపాధికి భంగం కలగకుండా, వారికి ప్రత్యామ్నాయ మార్గాలు చూపించే విధంగా మానవతా దృక్పథంతో వ్యవహరించాలని కోరుతున్నాము. పీలేరు బస్‌స్టాండ్ అభివృద్ధి జరిగి, ప్రయాణికులకు అన్ని వసతులు సమకూరితే డిఎం పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది. ప్రజలు మిమ్మల్ని ఎప్పటికీ మరవరు నిబంధనల అమలులో మీరు చూపిస్తున్న నిబద్ధతకు, నిజాయితీకి సిపిఐ, ఏఐటీయూసీ తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము. బస్ స్టాండ్ అభివృద్ధికి మా సంపూర్ణ సహకారం ఉంటుందని తెలియజేస్తున్నాము అని అన్నారు.

## ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికుల వివరాలు స్పష్టంగా తెలియజేయాలి

**నిమ్మనపల్లి మే 12 ప్రభాతవార్త** మదనపల్లె గ్రామీణ పరిధిలో ఉన్న నిమ్మనపల్లి మండలం పోలీస్ శాఖ తరఫున ప్రజలందరికీ, ముఖ్యంగా భవన నిర్మాణ కాంట్రాక్టర్లు, హోటల్ యజమానులు, నివాస గృహాల యజమానులు, వ్యాపార సంస్థల యజమానులు, ఇటుక బట్టీల యజమానులు, గోదాముల యజమానులు మరియు ఇతర ప్రాంతాల నుండి వచ్చిన కార్మికులను పనిలో ఉంచుకున్న వారందరికీ తెలియజేయునదేమనగా, మన మదనపల్లె గ్రామీణ పరిధిలో ఉన్న నిమ్మనపల్లి మండలం లోకి వివిధ రాష్ట్రాల నుండి అనేక మంది కార్మికులు వచ్చి భవన నిర్మాణ పనులు, హోటళ్లలో సేవలు, ఇటుక బట్టీలలో పనులు, డ్రైవర్లుగా, గృహ సేవకులుగా, వాచ్‌మెన్లుగా, పరిశ్రమలలో ఇతర వృత్తులలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు.ఇట్టి ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికుల పూర్తి వివరాలు సంబంధిత పోలీస్ స్టేషన్ వద్ద నమోదు చేయించడం ప్రతి యజమాని, కాంట్రాక్టర్ మరియు బాధ్యులైన వ్యక్తుల చట్టబద్ధమైన బాధ్యతగా భావించవలెను. ఈ క్రమంలో ఎవరి వద్ద ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులు పనిచేస్తున్నారో, వారు తమ వద్ద పనిచేస్తున్న ప్రతి కార్మికుడిని రెండు (2) లేదా మూడు (3) రోజులలోగా మదనపల్లె గ్రామీణ పరిధిలో ఉన్న కురబలకోట మండలం నిమ్మనపల్లి పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి హాజరు పరచవలెను. అదేవిధంగా, ఆ కార్మికుల పూర్తి పేరు, తండ్రి పేరు, స్వస్థల చిరు నామా, ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, గతంలో పనిచేసిన ప్రదేశం, ప్రస్తుతం పనిచేస్తున్న ప్రదేశం, యజమాని పేరు, కాంట్రాక్టర్ పేరు, ఫోటోలు ఇతర అవసరమైన వివరాలను పోలీసు శాఖ నిర్దేశించిన ప్రొఫార్మాలో పూర్తి చేసి సమర్పించవలెను.ఇటీవల కాలంలో వివిధ ప్రాంతాలలో గుర్తు తెలియని వ్యక్తులు కార్మికుల పేరుతో వచ్చి అనుమానాస్పద కార్యకలాపాలకు పాల్పడిన సందర్భాలు గమనించబడినందున, ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ మరియు నేరాల నివారణ దృష్ట్యా ఈ నమోదు ప్రక్రియ తప్పనిసరి చేయబడినది.పోలీసు శాఖ తరచూ నిర్వహించే తనిఖీలలో భాగంగా ఇతర రాష్ట్రాల కార్మికులను ప్రశ్నించినప్పుడు, వారు ఎక్కడ పనిచేస్తున్నారు, ఎవరి వద్ద నివసిస్తున్నారు, ఎవరి ఆధ్వర్యంలో పనిచేస్తున్నారు అనే వివరాలు వెల్లడించిన సందర్భంలో, ఆ కార్మికుల వివరాలు పోలీస్ స్టేషన్ రికార్డుల్లో లేనట్లయితే సంబంధిత యజమాని, కాంట్రాక్టర్ లేదా బాధ్యులైన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పనిసరిగా తీసుకోబడును.కావున మదనపల్లె గ్రామీణ పరిధిలో ఉన్న నిమ్మనపల్లి మండలం ప్రజలందరూ, ముఖ్యంగా యజమానులు మరియు కాంట్రాక్టర్లు, ఈ విషయాన్ని అత్యంత ప్రాముఖ్యతతో తీసుకొని వెంటనే పోలీసు శాఖకు సహకరించి, అవసరమైన వివరాలు సమర్పించి, మదనపల్లె గ్రామీణ పరిధిలో ఉన్న నిమ్మనపల్లి మండలం నందు శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావలసిందిగా మనవి ప్రజల సహకారమే పోలీసులకు సహకరించాలన్నారు.

## ఎమ్మెల్యేచే సిఎం సహాయనిధి చెక్కు పంపిణి



చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**మదనపల్లె, మే 12 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పంపిణీ చేశారు. పట్టణంలోని 13వ వార్డు మోతీనగర్‌లో మహమ్మద్‌షామీర్ బాషాకు మంజూరు అయిన రూ.84వేలు సిఎం రిలీఫ్‌పండ్ చెక్కును వారి ఇంటివద్ద వార్డు ఇన్‌చార్జ్ నస్రీన్‌తాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సంధ్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యాలతో కార్పోరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది వైద్యఖర్చులకు సంబంధించిన బిల్లులు ప్రభుత్వానికి సమర్పిస్తే ముఖ్యమంత్రి సహాయనిధి కింద నిధులు మంజూరు అవుతాయన్నారు. పేదవాని ఆరోగ్యానికి సిఎం సహాయనిధి భోరసా కానుక అన్నారు. ఈకార్యక్రమంలో టౌన్‌బ్యాంకు ఛైర్మెన్ నాదేళ్ళ విద్యాసాగర్, నవీన్‌చౌదరి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే పట్టణంలోని పలు ప్రాంతాల్లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పోతబోలు వద్ద జలధార కార్యక్రమానికి ఎమ్మెల్యే భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు.

# అన్నదాతకు చేయూతనిస్తున్న కూటమి ప్రభుత్వం

### రాయచోటి మార్కెట్ కమిటీ ఛైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి మే 12 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అన్నదాతకు చేయూతనిస్తోందని రాయచోటి మార్కెట్ కమిటీ ఛైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన రాయచోటి పట్టణంలోని మాసాపేటలో గల మార్కెట్ యార్డులో మీడియాతో మాట్లాడుతూ వ్యవసాయ పంటల సాగులో ఆధునిక పద్ధతులు పెరుగుతున్న నేపథ్యంలో కూలీల కొరతను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ ముందే ఆధునిక వ్యవసాయ పనిముట్లను అందిస్తోందన్నారు.ఇప్పటికే ప్రభుత్వం సబ్సిడీ ద్వారా పంట కోత యంత్రాలు,పంట నూర్పిడి యంత్రాలను,పవర్ టిల్లర్స్ తదితర యాంత్రికరణ పరికరాలను అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. వ్యవసాయ యాంత్రికరణ పరికరాలను అర్హులైన రైతులందరికీ పారదర్శకంగా అందించాలని ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారే చేశారని చెప్పారు.రాయచోటి నియోజకవర్గంలో రైతులకు ఆధునిక యాంత్రికరణ పరికరాలను అందించడం ద్వారా వ్యవసాయ పంటల సాగులో నూతన హరిత విప్లవాన్ని తీసుకొచ్చేందుకు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.కూటమి ప్రభుత్వం యాంత్రికరణ పథకం కింద అన్నమయ్య జిల్లాకు ఒక కోటి 70 లక్షలు నిధులు కేటాయించడం జరిగిందని,ఈ పథకం ద్వారా 472 మంది రైతులకు యాంత్రికరణ పరికరాలు ఇస్తారని,రైతులు దరఖాస్తు చేసుకుని ప్రభుత్వము అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతుల పక్షిపతిగా వ్యవహరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా రైతుల సంక్షేమం కోసం పనిచేస్తున్నారని చెప్పారు.ఇప్పటికే అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.20 వేలు పెట్టుబడి సాయం అందిస్తూ రైతులను ఆదుకుంటున్నారని తెలిపారు.

## ధైర్యసాహసాలకు ప్రతీక హనుమంతుడు



**నిమ్మనపల్లె, మే 12 ప్రభాతవార్త** ధైర్యసాహసాలకు ప్రతీక హనమంతులు ఆంజినేయస్వామి కృపకటాక్షం ప్రతి ఒక్కరికి అవసరమని హనుమాన్‌జయంతి సందర్భంగా నిమ్మనపల్లె అభయ ఆంజనేయ స్వామి నిర్మాతలు, ధర్మకర్తలు వృద్ద దంపతులు రిటైర్డు ఎంపిడిఓ బయమ్మ, శంరయ్యలు అన్నారు. మండల కేంద్రమైన నిమ్మనపల్లెలోని బస్టాండు ప్రాంతంలో వెలసిన అభయాంజనేయస్వామి ఆలయంలో హనుమాన్‌జయంతి సందర్భంగా మంగళవారం అంకురార్పణ స్వస్థిపున్యావచనం, అభయాంజనేయ స్వామికి పంచామృతాభిషేకాలు, ఆకుపూజ, పుష్పాభిషేకం అలంకరణలు, ప్రసాద వినియోగం తదుపరి విశ్వహిందూపరిషత్ వారి ఆధ్వర్యంలో హనుమాన్‌శోభ యాత్ర స్టేట్‌బ్యాంకు ఇండియా నిమ్మనపల్లె నుంచి అభయాంజనేయస్వామి దేవస్థానం మీదుగా పాతబస్టాండు, సాయిబాబగుడి వీదుగా తవళం మీదనుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ జరిగింది. ఈ ప్రత్యేక పూజలు, హోమాల కార్యక్రమంలో భక్తాదులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. వేదపండితులు పలు హోమాలు నిర్వహించారు.

## సన్యాసివారిపల్లిలో దాహం..దాహం..



**కలికిరి, మే 12, ప్రభాతవార్త:** మండలంలోని మేడికుర్తి పంచాయతీ సన్యాసివారిపల్లి గ్రామంలో గత 2నెలలుగా మంచినీటి సమస్య తలెత్తి గ్రామస్థులు ఇబ్బంది పడుతున్నా పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఉన్న రక్షిత మంచినీటి బోరులో పూర్తిగా అడుగంటిపోయిందన్నారు. గత సంవత్సరం కిందట గ్రామంలో కొత్త బోరు వేశారని దానికి ఇంత వరకు మోటారు అమర్చలేదన్నారు. దీంతో 2 నెలలుగా మంచినీటి కోసం వ్యవసాయ బోర్ల వద్దకు పరుగులు తీస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్త బోరుకు కొత్త మోటారు ఏర్పాటు చేయాలని పలుమార్లు పంచాయతీ కార్యదర్శికి విన్నవించినా పంచాయతీలో నిధులు లేవంటూ చెబుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కరించాల్సి ఉంది. గ్రామంలో సుమారు 200 కుటుంబాలు జీవనం గడుపుతున్నారు. కావునా ఉన్నతాధికారులు స్పందించి మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సి ఉంది.

## విద్యార్థులలో సృజనాత్మకత పెంపొందించడమే గ్రంథాలయాల ముఖ్య కర్తవ్యం

### గ్రంథాలయ అధికారి అమరనాథ్



**పీలేరు మే 12 ప్రభాతవార్త:** వేసవి విజ్ఞాన శిభిరాలసందర్భంగా ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరాలలో పిల్లలకు వివిధ ఆటల, పోటీలను నిర్వహించామని గ్రంథాలయ అధికారి అమరనాథ్ తెలిపారు. మంగళవారం తమ గ్రంథాల యనికి విచ్చేసిన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతు సృజనాత్మకత పరిజ్ఞానాన్ని పెంపొందించడమే గ్రంథాలయాల యొక్క ముఖ్య కర్తవ్యమని ఆయన వెల్లడించారు .వేసవి విజ్ఞాన శిభిరాలలో భాగంగా ప్రతిరోజు పిల్లలకు ఉపయోగపడే పుస్తకాలతో పాటు జనరల్ నాలెడ్జ్ కంప్యూటర్ల పరిజ్ఞానం, అవగాహనా అయిన తర్వాత గ్రంథాలయ ఆవరణంలో వివిధ ఆటల పోటీలను నిర్వహించామని తెలిపారు.క్యారం బోర్డ్,చెస్ వివిధ ఆటలను నిర్వహించామని తెలిపారు.

